క్లుప్తంగా

లావూడితండా వాసికి డాక్టరేట్

మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలంలోని లావూడితండాకు చెందిన లావూడి సురేష్ హైదరాబాద్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందాడు. స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లోని హెల్త్ సైన్సెస్ విభాగంలో ప్రొఫెసర్ బీఆర్.శ్యామన్న ఆధ్వర్యంలో సురేష్ చేసిన పరిశోధనల కృషిని గుర్తించి యూనివర్సిటీ 24వ కాన్వకేషన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతులమీదుగా సురేష్ ఇటీవల డాక్టరేట్‌పట్టాను అందుకున్నారు.

రూరల్ ఎస్‌ఐకి సన్మానం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పిల్లి లోకేష్‌ను బీసీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ మహిళా జిల్లా కార్యదర్శి బంటు కవిత, యాదవ సంఘం నాయకులు మురళియాదవ్, వెంకటేశ్వర్లు ఉట్లపల్లి మాజీ సర్పంచ్ తక్కెలపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

కేటీఆర్‌ను అరెస్ట్ చేయాలి

మిర్యాలగూడ : బీసీ మహిళ మంత్రి కొండా సురేఖపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్‌ను ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ మంత్రి సురేఖ బీసీ మహిళ అని చూడాకుండా సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో సయ్యద్ ఖాదర్, అల్లం నాగరాజు, బాలునాయక్, కృష్ణనాయక్, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లియాఫీ ఆవిర్భావ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న సంఘం నాయకులు

మిర్యాలగూడ అర్బన్: లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాపోలు వెంకటేశ్వర్లు, బండి వజ్రారెడ్డి, హనుమంతునాయక్, వేదమూర్తి, కర్నాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు



విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయిస్తున్న మాజీ సర్పంచ్ రవినాయక్

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొల్‌ముంతలపహాడ్ గ్రామపంచాయతీలోని బాపూజీనగర్ గ్రామ మాజీ సర్పంచ్ రమావత్ రవికుమార్ సుమారు రూ.30వేలు సొంత నిధులు వెచ్చించి మూడు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించారు. గ్రామస్తుల విన్నపం మేరకు మూడు విద్యుత్ స్తంభాలు, వీధి లైట్లను ఏర్పాటు చేయించినట్లు మాజీ సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పరుశురాములు, శివ పాల్గొన్నారు.

దాతల సేవలు అభినందనీయం

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తోడ్పాటు అందించే దాతల సేవలు అభినందనీయమని గుడిపల్లి మండల విద్యాధికారి సముద్రాల శ్రీనివాస్ అన్నారు.బుధవారం గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూత్ ఫర్ సేవా సంఘం ఆర్థిక సహాయంతో అందజేసిన స్కూల్ బ్యాగులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోలి శ్యామ్,టీఎస్‌యూటీఎఫ్ గుడిపల్లి మండల అధ్యక్షుడు వెంకటయ్య తదితరులున్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

వేములపల్లి(మాడ్గులపల్లి): మాడ్గులపల్లి మండలంలోని ఇందుగుల గ్రామానికి చెందిన కిన్నెర మైసయ్య ఇటీవల మొబైల్‌ను పోగొట్టుకున్నాడు. మాడ్గులపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా మొబైల్‌ను ట్రాక్ చేసి బుధవారం బాధితుడికి అందించినట్లు ఎస్‌ఐ కృష్ణయ్య తెలిపారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

కట్టంగూర్ : మండలంలోని చెర్వుఅన్నారం ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి ఇరుగు జశ్వంత్‌కుమార్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం కందాల రమ, వ్యాయామ ఉపాధ్యాయుడు చింతమల్ల పుల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1న యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు హైస్కూల్‌లో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 17 పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు.

మహాత్ముడికి ఘన నివాళి



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్

- గాంధీ ఆశయసాధనకు కృషిచేయాలని వక్తల పిలుపు

హాలియా : మహాత్మాగాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమనరేందర్‌రెడ్డి కోరారు. బుధవారం హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ సలహాదారు పిల్లి అంజనేయులు, కౌన్సిలర్లు శ్రీనివాస్, ప్రసాద్ నాయక్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, గౌనీ రాజా రమేష్ యాదవ్, తక్కెళ్ళపల్లి సైదులు, మేనేజర్ రషీద్, ఆర్వో శ్రీధర్‌రెడ్డి, టీఎంసీ వసంత్‌కుమార్, టీడీపీ నాయకులు నర్సిరెడ్డి, రమణారెడ్డి, శ్రీను, సైదులు, బలరాంరెడ్డి, తిరుపతయ్య, కంచర్ల వెంకన్న, ఉపేందర్, వేముల రామస్వామి, రవి, సైదులు ఉన్నారు.

నాయుడుపాలెం గ్రామంలో..

పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందా సైదులురావు గౌతమ్ ఆధ్వర్యంలో మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో వీర్రాజు చౌదరి, రావుల ఉపేందర్ యాదవ్, కొండా సతీష్, బాలాజీ నాయక్, వెంకటేష్, బాలు, శ్రీకాంత్, బాషా, రవి ఉన్నారు.

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లోని గ్రామ పంచాయతీలలో బుధవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు గాంధీ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలు శాఖల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): గాంధీ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామపంచాయితీల్లో, ప్రధాన కూడళ్లలోని గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: పైలాన్‌కాలనీలోని గాంధీ బజారులో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంగలి జంగయ్య, ముజీబ్ ,శ్రీనివాస్, మణికంఠ ,చిన్ని ,సంతోష్, నీలా, రఘునందన్ ,కేదాస్, నాగరాజు, రవిశంకర్ ,నాసర్, రమణారెడ్డి, చంద్రకాంత్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : జాతి పిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు ,అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు విడియాల రామయ్య,శేఖర్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వీరమల్ల పరమేశ్,ఇడుకుళ్ల నాగేష్,భిక్షమయ్య,గట్టు శ్రీనివాస్,కుంచకూరి శేఖర్, వెంకటేశ్వర్లు, జగన్,దొడ్డి లక్ష్మయ్య,కోటి,సముద్రాల అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి: మండల కేంద్రంతో పాటు మాల్ వెంకటేశ్వర్ నగర్, కుర్మేడ్ గ్రామాల్లోని మహాత్మా గాంధీ విగ్రహానికి బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.మండల కేంద్రంలోని తహసిల్దార్,ఎంపీడీవో కార్యాలయాలలో,గ్రామపంచాయతీలలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాకాంత్ శర్మ,ఎంపీడీవో సుజాత,ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వి.లక్ష్మణ్, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,అంగిరేకుల గోవర్దన్,మాసభాస్కర్, సీతారాములు ,ఆర్యవైశ్య సంఘం నాయకులు ,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి

మిర్యాలగూడ: మహాత్మాగాంధీ 155వ జయంతిని బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పలు పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రైస్ మిల్లర్లు గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, రైస్ మిల్లర్లు కర్నాటి రమేష్ రేపాల మధుసూదన్, గౌరు శ్రీనివాస్, గుంట సంతోష్‌రెడివ్వ, బాబి, చిల్లంచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో

మిర్యాలగూడ టౌన్ : జాతి పిత మహాత్మాగాంధీ జయంతిని బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, ఆర్‌ఓ జ్ఞానేశ్వరీ, ధనుంజయ, సాంబయ్య, సాజిలతో పాటు నాయకులు అమృతం సత్యం, అశోక్ తదితరులున్నారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి : జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓమొహసిన్ బిన్ అహ్మద్ ఆధ్వర్యంలో బుధవా కార్యక్రమంలో ఎంపీడీవో మొహసిన్ బిన్ అహ్మద్, ఎపీవో సూర నాయక్, సయ్యద్ అమీర్, వెంకట్‌రెడ్డి, దుర్గయ్య, ఉమమహేశ్వర్, రవికుమార్‌లతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులున్నారు.

డిండిలో..

డిండి: మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ,ప్రై వేటు కార్యాలయాల్లో అధికారులు జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి : కొంమల్లేపల్లి మండల కేంద్రంలో బుధవారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్, మండల విద్య వనరుల కేంద్రంతో పాటు అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు సముద్రాల దానయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, గుమ్మడవెల్లి జనార్దన్, ఊరె నరేష్, నీలా విజయ్‌కుమార్, చెట్లపల్లి శ్రీనివాసులు,సోమ జగన్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడులో

గుర్రంపోడు : మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలంలో బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు గాంధీ చిత్రటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, నాయకులు చనమల్ల జగదీశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ చనమల్ల యాదవరెడ్డి, వెలుగు యాదయ్య, కమతం జగదీశ్వర్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న, నాయకులు తగుళ్ల యాదయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

దేవరకొండ: మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.బుధవారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు బాబా,రాజేష్,ఇలియాస్,రాములు,బొడ్డుపల్లి కృష్ణ,ఉన్నారు.

స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో:

మహాత్మా గాంధీ జయంతిని బుధవారం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌విటి,రాపోలు నిరంజన్,భాస్కర్‌రెడ్డి, తాళ్ల సురేష్,జయరాములు,రాజ్‌కుమార్‌రెడ్డి,తదితరులున్నారు.

మున్సిపల్ కార్యాలయంలో:

మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బుధవారం దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సిహ వైస్ చైర్మన్ రహత్‌అలీ,కౌన్సిలర్లు దేవేందర్‌నాయక్,గాజుల మురళి ,తౌఫిక్, వెంకటేశ్వర్లు పొన్నెబోయిన సైదులు, కార్యాలయ సిబ్బంది,తదితరులున్నారు.



మిర్యాలగూడ కోర్టు అవరణలో పరిసరాలను శుభ్రం చేస్తున్న న్యాయమూర్తులు



మాల్ వెంకటేశ్వర్ నగర్‌లో నివాళులర్పిస్తున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు



అడవిదేవులపల్లి: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది



తిరుమలగిరి: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్



మిర్యాలగూడ : గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్



సాగర్ : పైలాన్‌కాలనీలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కొండమల్లేపల్లిలో ...



హాలియా: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ అనుపమనరేందర్‌రెడ్డి



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మిర్యాలగూడ అర్బన్ : గాంధీ జయంతి సందర్భంగా బీఆర్‌టీయూ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని వర్శిత మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు రక్తదానం చేశారు. అనంతరం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ రాష్ట్ర నాయకులు మహ్మద్ నాజర్ అలీని సత్కరించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు విజయభాస్కర్, నూతన్, సమీర్, హతీరాం, పాష, రమేష్, లింగయ్య పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యూనియన్ నాయకులు

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ ఉమాదేవి

పెద్దవూర: గ్రామాల్లో ప్రస్తుతం సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న దృష్ట్యా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ మానె ఉమాదేవి కోరారు. బుధవారం మండలంలోని వెల్మగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకంపై నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు సంవత్సరంలో వంద రోజుల పనిదినాలు కల్పించడానికి పనులు గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ యాట వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ పంకజ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీను, పంచాయతీ కార్యదర్శి ముంతాజ్, టెక్నికల్ అసిస్టెంట్‌లు చారి, మహేష్ పాల్గొన్నారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నల్లగొండ టూటౌన్: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్‌తో కలిసి రోడ్లు ఊడ్చి శుభ్రం చేశారు. కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్‌రెడ్డి, గోగుల శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

అర్హులకు పాస్‌పుస్తకాలు ఇవ్వాలి : జూలకంటి



కల్లెపల్లిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ: దామరచర్ల మండలంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం దామరచర్ల మండలంలోని కల్లెపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం పార్ట్ బిగా ఉన్న భూములను సర్వేలు నిర్వహించి గాలికి వదిలేసారని, దీనివల్ల నిరుపేద రైతులకు రైతు బీమా, రైతు భరోసా, బ్యాంక్ రుణాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా కల్లేపల్లి శివారులో సర్వే నెం.148 చాలామంది దళిత కుటుంబాల వారు ఉంటున్నారని సర్వే చేసి ఎన్నో ఏండ్లు కావొస్తున్నా ఇప్పటివరకు పట్టాలు అందించడం లేదన్నారు. మండలంలో ఉడాఫా భూములను సర్వే చేయించి ఆ రైతులకు కూడా న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా పవర్ ప్లాంట్ కింద భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలన్నారు. లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, మాలోతు వినోద్‌నాయక్, పాపానాయక్, దయానంద్, ఎర్ర నాయక్, విజయ్, అంజయ్య, లక్ష్మయ్య, రాజు, హచ్చు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబురాలు



మిర్యాలగూడ : సీతారాంపురంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చింతపల్లి సాయిబాబా దేవాలయం వద్ద బతుకమ్మలతో మహిళలు



గుర్రంపోడు : కొప్పోలు రామాలయంలో బతుకమ్మలతో మహిళలు



హాలియాలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే భగత్



మిర్యాలగూడ : ముత్తిరెడ్డికుంటలో బతుకమ్మ అడుతున్న మహిళలు



హాలియాలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పెద్దవూరలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కొండమల్లేపల్లి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



హాలియాలో దేవీ నవరాత్రులకు మండపాన్ని ముస్తాబు చేస్తున్న కమిటీ సభ్యులు

హాలియా : మున్సిపాలిటీ కేంద్రంలోని స్వయంభూ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఈనెల 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఎస్‌వీఎస్ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పురోహితులు గోవర్ధనా రాఘవాచార్యులు తెలిపారు. బుధవారం ఉత్సవాలకు సంబంధిన కర పత్రాలను హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమనరేందర్‌రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈనెల 3న బాల త్రిపుర సుందరీదేవి రూపంలో, 4న శ్రీ గాయత్రీ దేవీగా, 5న అన్నపూర్ణాదేవీ రూపంలో, 6న లలితా త్రిపుర సుందరిదేవీ రూపంలో, 7న శ్రీ మహాలక్ష్మీ రూపంలో, 8న శ్రీ శాఖాంబరి దేవి రూపంలో, 9న శ్రీ మహా సరస్వతీదేవీ రూపంలో, 10న మహా దుర్గాదేవీ రూపంలో, 11న మహిషాసురమర్ధిని రూపంలో, 12న రాజరాజేశ్వరీ దేవీ రూపంలో రూపంలో అమ్మవారిని అలంకరిస్తారని తెలిపారు. అదే రోజు అమ్మవారి నిజరూప దర్శనం ప్రత్యేకంగా అలంకరణ జరుగుతుందని పురోహితుడు రాఘవాచార్యలు పేర్కొన్నారు. అదే విధంగా దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల లో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని పలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యం లో విగ్రహాలను ప్రతిష్టి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఇనుప రేకులు, పాలిథీన్ కవర్లు, పందిళ్ల వేసే పనిలో నిగమ్నమయ్యారు. హాలియాలోని పలు వీధుల్లో దుర్గామాత విగ్రహా లను ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను జరుపుకోనున్నారు. ఇప్పటికే ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గామాత విగ్రహాలను కొనుగోలు చేసి ఉత్సవాలకు సిద్ధం అయ్యారు.

ఆలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



వేములపల్లి : ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వేములపల్లి: ఆలయాల అభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఆమనగల్లు గ్రామంలో కొలువైన శ్రీరామ లింగేశ్వరస్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, దేవాదాయ శాఖ డీఈ రాజేశ్వర్‌రావు, అసిస్టెంట్ దామోదర్, ఏఈ రాజయ్య, మృత్యుంజయశాస్త్రి, నాయకులు పుట్టల కృపయ్య, పిల్లల సందీప్‌నాయుడు, సబ్బు సతీష్‌రెడ్డి, వల్లంపట్ల అబ్రహం, వల్లంపట్ల కోటయ్య, లింగారెడ్డి, సైదులు, నర్సయ్య, సతీష్‌చారి, జయరాజు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఆయన దామరచర్ల మండలంలోని వాడపల్లి శివాలయంతోపాటు వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామంలోగల శివాలయం దేవాలయాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. త్వరలో నిధులను వెచ్చించి దేవాలయాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని దేవాలయాలయ అభివృద్ధికి అనేక నిధులు కేటాయిస్తుందన్నారు.